పింఛన్ల మంజూరులో విప్లవాత్మక మార్పులు


యలమంచిలి: మేడపాడులో నూతన పింఛన్లు పంపిణీ చేస్తున్న వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు


పెనుగొండ: ఇలపర్రులో పింఛన్ అందిస్తున్న మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షురాలు పద్మావతి

యలమంచిలి: పింఛన్ల మంజూరు, పంపిణీలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) అన్నారు. మండల వ్యాప్తంగా నూతనంగా మంజూరైన పింఛన్ల లబ్ధిదారులకు మేడపాడులో బుధవారం నిర్వహించిన వైఎస్సార్ పింఛన్ల కానుక కార్యక్రమంలో ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో 65 ఏళ్లు వచ్చిన తరువాత, అప్పటికే పింఛన్లు మంజూరైన వారిలో ఎవరైనా మరణిస్తేనే వారి స్థానంలో కొత్త పింఛన్లు ఇచ్చేవారన్నారు. అది కూడా వారి పార్టీకి అనుకూలంగా ఉండి, లంచమిస్తే కానీ పింఛన్ వచ్చేది కాదన్నారు. పింఛన్ ఇచ్చే సమయంలో వయో వృద్ధులు, వికలాంగులు ఎండనకా, వాననక సంబంధిత గ్రామ పంచాయతీ కార్యాలయానికి కాళ్లు ఈడ్చుకుంటూ వెళ్లి లైనులో నిలబడితే వెళ్లిన నాలుగైదు గంటలకు కానీ పింఛన్ డబ్బులు చేతికి అందేవి కావన్నారు. కానీ జగనన్న ముఖ్యమంత్రి అయిన తరువాత పింఛన్ మంజూరు వయస్సును 60 ఏళ్లకు తగ్గించి, ఆ వయస్సు వచ్చిన వెంటనే కొత్త పింఛన్ మంజూరు చేస్తున్నారన్నారు. ఎక్కడికి వెళ్లాల్సిన అవసరం లేకుండా వలంటీర్ల ద్వారా ఒకటవ తారీఖున కోడి కూయకముందే పింఛన్ డబ్బులు వారి చేతిలోనికి వస్తున్నాయన్నారు. పైగా వృద్ధులు ఆరోగ్యరీత్యా దూర ప్రాంతంలో ఉన్న వలంటీర్ అక్కడికి వెళ్లి పింఛన్ ఇస్తున్నారన్నారు. ఇలాంటి మంచి వ్యవస్థకు శ్రీకారం చుట్టిన జగనన్నకు వచ్చే ఎన్నికలలో పింఛన్ తీసుకునే వారంతా బాసటగా నిలవాలని గోపి కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ రావూరి వెంకటరమణ బుజ్జి, సర్పంచ్ గంటా శాంతకుమారి, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు, సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్ గుర్రాల వెంకట్రావు, జేసీఎస్ మండల కన్వీనర్ ఓదూరి భాస్కరరావు ఉప సర్పంచ్ ముద్దల శ్రీనివాస్ నాయకులు వినుకొండ రవి, గంధం సత్యకీర్తి, అడబాల రాము, కుక్కల సూరయ్య, కుక్కల బాలచంద్రన్, గాది వరదయ్య, ఇలపకుర్తి నరసింహారావు, తోట రామకృష్ణ, గుబ్బల వేణుగోపాలస్వామి, పాలంకి శ్రీనివాసరావు, కవురు గోపి, అనిశెట్టి మల్లిక, మేడిది విజయ జ్ఞానమణి, నిమ్మకాయల రామకృష్ణ, మద్దా శ్రీనివాసరావు, దంగేటి రాజమణి తదితరులు పాల్గొన్నారు.

అవ్వాతాతలకు అండగా సీఎం జగన్

పెనుగొండ: ఎన్నికల్లో ఇచ్చిన హామీకి కట్టుబడి అవ్వాతాతలకు రూ.3 వేలకు పింఛన్లు పెంచి మాట నిలుపుకున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని పెనుగొండ మండల సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షురాలు దండు పద్మావతి అన్నారు. బుధవారం పెంచిన పింఛన్లను పంపిణీ చేశారు. పెనుగొండ, ఆచంట మండలాల్లో వాడవాడలా పెరిగిన పింఛన్‌లు అట్టహాసంగా పంపిణీ చేశారు. ఆయా ప్రాంతాల్లో జరిగిన కార్యక్రమాల్లో మండల కన్వీనరు నల్లిమిల్లి బాబిరెడ్డి, ఉపాధ్యక్షులు పులిదిండి వెంకటేశ్వరరావు, సొసైటీ అధ్యక్షుడు వేండ్ర వెంకటేశ్వర్లు, వేగిరాజు శ్రీనివాస రాజు, సర్పంచ్‌లు జక్కంశెట్టి చంటి, సుంకర సీతారాం, ఉప సర్పంచ్ ఆకొశెట్టి చంటి, మండల యువజన విభాగ కన్వీనరు సుంకర నాగబాబు, పంచాయతీ సభ్యులు పూతినీడి శ్రీను, పిల్లి చాముండేశ్వరరావు, కోళ్ల అప్పారావు, ఎంపీటీసీ సభ్యుడు తాడి సుబ్బిరెడ్డిలు పాల్గొన్నారు.

క్లుప్తంగా

పదో తరగతి విద్యార్థులకు టెస్ట్ పేపర్ల పంపిణీ


విద్యార్థులకు మోడల్ బుక్స్, ప్యాడ్‌లు అందిస్తున్న రోటరీ క్లబ్ సభ్యులు

పాలకొల్లు సెంట్రల్: విద్యార్థులు మంచి విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని రోటరీ క్లబ్ అధ్యక్షులు పెనుమాక రామ్మోహనరావు అన్నారు. బుధవారం స్థానిక ఏఎస్ఎస్ఎం మునిసిపల్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మోడల్ టెస్ట్ పేపర్స్, ప్యాడ్‌లు పంపిణీ చేశారు. రామ్మోహనరావు మాట్లాడుతూ పదో తరగతి చదువుకునే విద్యార్థులకు మోడల్ టెస్ట్ పేపర్స్ ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. అలాగే పరీక్షలు రాయడానికి వీలుగా 80 మంది పదవ తరగతి విద్యార్థులకు కొత్త ప్యాడ్‌లను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సెక్రటరీ రావాడ సతీష్, ట్రెజరర్ ఎం ప్రదీప్, గవర్నర్ యిమ్మిడి రాజేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్.విష్ణుమూర్తి, ఉపాధ్యాయులు ఆర్ దీపిక, ఎం సురేష్, గోపీకృష్ణ, దాసరి రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

వ్యవసాయాధికారుల సూచనలు పాటించండి


మొగల్తూరులో నాట్లు వేస్తున్న వ్యవసాయ కూలీలు

మొగల్తూరు: తుపాను కారణంగా దాళ్వా సాగు పనులు ఆలస్యమైన కారణంగా రైతులు వ్యవసాయాధికారుల సూచనలను పాటించి అధిక దిగుబడి సాధించాలని వ్యవసాయాధికారి అబ్దుల్ రహీమ్ కోరారు. బుధవారం మొగల్తూరులో పర్యటించిన ఆయన వరి నాట్లు వేస్తున్న రైతులతో, వ్యవసాయ కూలీలతో మాట్లాడారు. నాట్లు వేసే ముందు నేలను సమానంగా చదును చేయాలన్నారు. ఒక చదరపు మీటర్‌కు 44 కుదుళ్లు ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని, 2 లేదా 3 సెంటిమీటర్ల లోతులో నాట్లు వేయాలన్నారు. నాటు వేయడం పూర్తికాగానే ఎకరాకు 24 కేజీల పోటాష్, 24 కేజీల నత్రజనని వేయాలని, జింక్ తెగులు రాకుండా 20 కేజీల జింక్ సల్ఫేటన్ వినియోగించాలని సూచించారు. రైతులకు అవసరమయ్యే సలహాలు, సూచనలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని, రైతు భరోసా కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

విద్యతో పాటు క్రీడలు కూడా అవసరమే


క్రీడాకారులకు షూస్ అందిస్తున్న ఫెమినా క్లబ్ సభ్యులు

పాలకొల్లు సెంట్రల్: విద్యార్థికి విద్యతో పాటు క్రీడలు కూడా ముఖ్యమైనవేనని పట్టణ లయన్స్ ఫెమినా క్లబ్ అధ్యక్షురాలు నారిన సూర్యకుమారి అన్నారు. బుధవారం స్థానిక అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో లయన్స్ ఫెమినా క్లబ్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు షూస్, దుస్తులు అందజేశారు. సూర్యకుమారి మాట్లాడుతూ మానసిక ప్రశాంతత, శారీరక దృఢత్వం కలగాలంటే ప్రతి విద్యార్థి క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో పది మంది క్రీడాకారులకు షూస్, క్రీడా దుస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ మాచేపల్లి ఉమా, మీనా మణిదీప్తి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ టి.కృష్ణ, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ భద్రాచలం తదితరులు పాల్గొన్నారు.

మండలస్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం

పెనుమంట్ర: ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీల్లో భాగంగా పెనుమంట్ర మండలంలో రెండు రోజుల పాటు జరిగే క్రికెట్ పోటీలు బుధవారం ప్రారంభమయ్యాయి. పెనుమంట్ర ఆంధ్ర అసోసియేషన్ యూకే జూనియర్ కళాశాల, నెగ్గిపూడి శ్రీవేణుగోపాల ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణాల్లో ఈపోటీలు జరుగుతున్నాయని, గ్రామ స్థాయి నుంచి జరుగుతున్న పోటీల్లో విజేతలైన క్రీడాకారులను మండల స్థాయి పోటీలకి ఎంపిక చేసి ఈ పోటీలు నిర్వహించినట్లు ఎంపీడీఓ పద్మజ, ఆడుదాం ఆంధ్రా మండల కోఆర్డినేటర్ కర్రి కృష్ణారెడ్డి తెలిపారు.

అయోధ్య రాముని అక్షింతలు పంపిణీ

పెనుమంట్ర: అయోధ్య నుంచి తీసుకువచ్చి పెనుమంట్రలో శ్రీపట్టాభిరామస్వామి ఆలయంలో ఉంచిన శ్రీరాముని పవిత్ర అక్షింతలను హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో గురువారం గ్రామంలో ఇంటింటికీ పంపిణీ చేశారు. శ్రీరాముని ఉత్సవమూర్తులను రథంపై ఉంచి మేళతాళాలు, సన్నాయి వాయిద్యాల నడుమ ఊరేగిస్తూ మహిళా భక్తులు గడపగడపకు పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన నల్లమిల్లి రామిరెడ్డి, తుంపూడి రాంగోపాల్ దంపతుల ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించగా హిందూ ధర్మ ప్రచార పరిషత్ సభ్యులు, వైఎస్సార్‌సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు సుధీర్‌రెడ్డి, మండల యువజన విభాగం అధ్యక్షులు కొవ్వూరి నాగరాజ మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

కేదారీఘాట్‌లో త్వరలో శ్మశానవాటిక నిర్మాణం


సిద్ధాంతం కేదారీఘాట్‌లో శ్మశానవాటిక నిర్మాణంపై గ్రామస్తులతో మాట్లాడుతున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు


తూర్పుపాలెంలో మాజీ మంత్రి శ్రీరంగనాథరాజుతో రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ సెల్ చైర్మన్ జాన్సన్

పెనుగొండ: దక్షిణ కాశీగా పేరుగాంచిన సిద్ధాంతం కేదారీఘాట్‌లో శ్మశాన వాటిక అభివృద్ధి పనులు త్వరలోనే ప్రారంభిస్తామని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు తెలిపారు. బుధవారం కేదారీఘాట్‌లో చేపట్టబోయే శ్మశాన వాటికలోని నిర్మాణాలను గ్రామపెద్దలతో కలసి చర్చించారు. ఎన్నో ఏళ్లుగా శ్మశానవాటిక అభివృద్ధిని గత పాలకులు విస్మరించిరని, ఎన్నికల్లో ఇచ్చిన మాటకు కట్టుబడి నిర్మాణం చేపడతామని తెలిపారు. త్వరగానే నిర్మాణ పనులు ప్రారంభిస్తారన్నారు. పరిసర ప్రాంతాల నుంచి అంత్యక్రియలకు పవిత్ర స్థలమైన సిద్ధాంతానికి వస్తారన్నారు. వారి అభీష్టాల మేరకు నిర్మాణం ఉంటుందన్నారు. అనంతరం గ్రామంలో పలు కాలనీల్లో పర్యటించి సమస్యలకు పరిష్కారం చేయాలని ఆధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు చిన్నం ఏడుకొండలు, గ్రామ అధ్యక్షుడు జె.దామోదర్, సోషల్ మీడియా కన్వీనరు కంకిపాటి డేవిడ్, కేశవరపు గణపతి, నక్కా కృష్ణ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

రామన్నపాలెంలో ఎస్సీ కమ్యూనిటీ భవన నిర్మాణం

రామన్నపాలెంలో ఎస్సీ కమ్యూనిటీ భవన నిర్మాణం చేయడం జరుగుతుందని మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు భరోసా ఇచ్చారు. బుధవారం రామన్నపాలెంలో పర్యటించారు. పాత కమ్యూనిటీ హాలు తొలగించి, కొత్త భవన నిర్మిస్తామన్నారు. రామన్నపాలెంలో మధ్య పాలెంలో రహదారి నిర్మాణంపై అభ్యంతరాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కోర్టులో ఉన్నా ఇంటి నిర్మాణం పూర్తి చేశారని, 40 గృహాలకుఅవసరమైన రహదారికి అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఎంతవరకూ సమంజసమంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ యర్రంశెట్టి బుజ్జి, ప్రేమ్‌కుమార్, కంకిపాటి చినబాబు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ విజయానికి కృషి చేయాలి

రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. బుధవారం తూర్పుపాలెంలో మాజీ మంత్రి శ్రీరంగనాథరాజును రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ సెల్ చైర్మన్ మేడిద జాన్సన్, కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించారు. రాష్ట్రంలో పేదలకు సీఎం జగన్ ఎంతో మేలు చేశారన్నారు. సంక్షేమంలో దేశానికే దిక్సూచిగా మారారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కేవీఎస్ నారాయణ రెడ్డి(వాసు), సర్పంచ్‌లు బుర్రా రవికుమార్, జక్కంశెట్టి చంటి, బొడపాటి బుల్లియ్య, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ బొడ్డు డేవిడ్ రాజు, ఏపీ సీడ్స్ కార్పొరేషన్ డైరెక్టరు పోతుమూడి రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు పోడూరులో పింఛన్ల పంపిణీ

పోడూరు: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఉదయం 10 గంటలకు కొత్తగా పింఛన్ మంజూరైన లబ్ధిదారులకు మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు, వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల గోపి చేతులమీదుగా పింఛన్ సొమ్ము పంపిణీ చేయనున్నట్లు ఎంపీడీఓ డి.సుహాసిని తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆమె ఒక ప్రకటన విడుదుల చేశారు.

అంబేడ్కర్ ఆలోచనా విధానంలో సీఎం జగన్


పెనుగొండ గురుకుల పాఠశాలలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పుష్పరాజ్

పెనుగొండ: అభివృద్ధి విద్యతోనే సాధ్యమన్న భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆలోచనా విధానాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తుచా తప్పకుండా పాటిస్తున్నారని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు నన్నేటి పుష్పరాజ్ అన్నారు. బుధవారం పెనుగొండలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాలను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. ప్రతి విద్యార్థీ ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, మాల మహానాడు నాయకులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదంలో పెంకుటిల్లు దగ్ధం


మేడపాడులో మంటలను ఆర్పుతున్న దృశ్యం

యలమంచిలి: మేడపాడు గ్రామ వీఆర్‌ఏ పెదపట్నపు ఈశ్వరరావు ఇంట్లోని ఫ్రిజ్ బుధవారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కావడంతో పెంకుటిల్లు పాక్షికంగా దెబ్బతింది. ఆ సమయంలో ఇంటిలో ఎవరూ లేకపోవడంతో ఇంట్లోని ఎలక్ట్రికల్ వస్తువులతో పాటు, మంచాలు, దుస్తులు దగ్ధమయ్యాయి. స్థానికులు తలుపులు బద్దలు కొట్టి ఇంట్లోని కొన్ని వస్తువులను బయటకు తీశారు. అనంతరం ఫైర్ ఆఫీసర్ వైవీ జానకీరామ్ ఆధ్వర్యంలో అగ్నిమాపక సిబ్బంది శ్రీనివాస్, సురేష్‌కుమార్, రమణ, సూరిబాబు మంటలను అదుపు చేశారు. ప్రమాదంలో పెంకుటింటి పైకప్పు దెబ్బతింది. ప్రమాదం వల్ల సుమారు రూ.4 లక్షలు ఆస్తి నష్టం ఉంటుందని అధికారులు అంచనా వేశారు.

ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలి


కవిటంలో లబ్ధిదారులకు గ్యాస్ కనెక్షన్లు అందజేస్తున్న ఎంపీపీ సుమంగళి, సర్పంచ్ పూర్ణిమ

పోడూరు: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని కవిటం సర్పంచ్ చుట్టుగుల్ల పూర్ణిమ పిలుపునిచ్చారు. కవిటం గ్రామంలో 'వికసిత్ భారత్ సంకల్పయాత్ర' కార్యక్రమంలో భాగంగా బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. సర్పంచ్ చుట్టుగుల్ల పూర్ణిమ అధ్యక్షత వహించారు. సదస్సులో ఎంపీపీ సబ్బితి సుమంగళి సాగర్, ఈఓపీఆర్‌డీ ఎం.బలరామరాజు మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న ఆయుష్మాన్ భారత్, జల్‌జీవన్ మిషన్, పీఎంఎజేవై తదితర పథకాల గురించి వివరించారు. అనంతరం సదస్సులో కేంద్రప్రభుత్వ పథకాల ద్వారా అర్హులైన లబ్ధిదారులకు ఆయుష్మాన్ భారత్ హెల్త్‌కార్డులను, ఉజల యోజన గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ కర్రి శ్రీనివాసరెడ్డి, ఉప సర్పంచ్ పోతంశెట్టి సూర్యనారాయణరెడ్డి, సచివాలయ కార్యదర్శి జి.సత్యనారాయణరెడ్డి, బీజేపీ ఆచంట నియోజవర్గ కన్వీనర్ కేహెచ్‌వీ ప్రసాదరెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా హనుమంతుని ఆలయ వార్షికోత్సవం

మొగల్తూరు: స్థానిక చేపల మార్కెట్ రోడ్డులో ఉన్న దాసాంజనేయ స్వామి 41వ ఆలయ వార్షికోత్సవాన్ని గత నాలుగు రోజులుగా ఘనంగా నిర్వహిస్తున్నారు. బుధవారం స్వామి వారిని ప్రత్యేకంగా రూపొందించిన అశ్వ వాహనంపై స్వామి వారిని గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగించారు. గ్రామానికి చెందిన భక్తులు స్వామివారి ఊరేగింపులో పాల్గొన్నారు.

హుందా రాజకీయాలకు బాపిరాజు బ్రాండ్ అంబాసిడర్


చిలుకూరి బాపిరాజు విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు

యలమంచిలి: హుందా రాజకీయాలకు చిలుకూరి బాపిరాజు బ్రాండ్ అంబాసిడర్‌గా నిలిచేవారని నరసాపురం ఎమ్మెల్యే, ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. శిరగాలపల్లి సెంటర్లో ఏర్పాటు చేసిన మాజీ ఎంపీపీ దివంగత చిలుకూరి బాపిరాజు విగ్రహాన్ని బుధవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రసాదరాజు మాట్లాడుతూ శిరగాలపల్లి సర్పంచ్‌గా, సొసైటీ అధ్యక్షుడిగా, యలమంచిలి ఎంపీపీగా సుమారు 50 సంవత్సరాలపాటు రాజకీయ జీవితం గడిపిన బాపిరాజు ఏనాడూ అవినీతి మరక లేకుండా స్వచ్ఛమైన రాజకీయ జీవితాన్ని గడిపారన్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి), ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్, తిరుమల తిరుపతి దేవస్థాన పాలకమండలి సభ్యులు మేకా శేషుబాబు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, ఎంపీపీ రావూరి వెంకటరమణ తదితరులు బాపిరాజు సేవలను కొనియాడారు. అలాగే చిరకాల కోరికైన కల్యాణ మండపాన్ని శిరగాలపల్లిలో నిర్మించాలని తీర్మానించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి చిలువూరి కుమార దత్తాత్రేయ వర్మ, వైఎస్సార్ సీపీ నాయకులు చల్లా విశ్వేశ్వర రావు (నల్లయ్య) సీపీఎం నాయకులు నెక్కంటి సుబ్బారావు, సర్పంచ్ చిలుకూరి సుబ్బారావు చౌదరి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పాతూరి బుచ్చిరాజు తదితరులు పాల్గొన్నారు.


రిటైర్డ్ ఐఏఎస్ విజయకుమార్ పాదయాత్రకు సంఘీభావం


విజయకుమార్ పాదయాత్రకు సంఘీభావం తెలుపుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు

పాలకొల్లు సెంట్రల్: ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి ఐక్యతా విజయ పదం పాదయాత్ర చేస్తున్నట్లు రిటైర్డ్ ఐఏఎస్ విజయ కుమార్ తెలిపారు. బుధవారం పశ్చిమగోదావరి నుంచి కోనసీమ జిల్లాకు చేరుకుంటున్న పాదయాత్రలో పాలకొల్లు పట్టణ, యలమంచిలి మండల వైఎస్సార్ సీపీనాయకులు కలిసి సంఘీబావం తెలిపారు. ఈ సందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ దళితులతో పాటు వెనుకబడిన వర్గాల ప్రజలు యొక్క సమస్యలపై అధ్యయనం చేస్తున్నాన్నారు. ఇప్పటికి సుమారు రెండు వేల కిలో మీటర్ల వరకూ పాదయాత్ర కొనసాగినట్లు తెలిపారు. ఈ నెల 10వ తేదీన అమలాపురంలో బహిరంగ సభ ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు మానుకొండ శ్రీనుబాబు, ఉచ్చుల స్టాలిన్, కళ్యాణం గంగాదర్, లంక చిరంజీవి, వీరా ఉమాశంకర్, మందా హరికుమార్, మోకా ప్రేమ్‌చంద్, ఉల్లంపర్తి జాన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి


పాలకొల్లులో సావిత్రిబాయి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం


కోడేరులో ఉపాధ్యాయురాలిని సత్కరిస్తున్న ఎంఈఓ

పాలకొల్లు సెంట్రల్: మహిళల అభ్యున్నతికి, బాల్య వివాహాలను అరికట్టడానికి సావిత్రిబాయి పూలే చేసిన కృషి అమోఘమైనదని ఏఎస్ఎస్ఎం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వీకే మల్లేశ్వరరావు తెలిపారు. బుధవారం స్థానిక అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మల్లేశ్వరరావు మాట్లాడుతూ బాలికా విద్యను ప్రోత్సహించడానికి దళిత మహిళల అభ్యున్నతికి ఎంతో పాటుపడ్డారన్నారు. అనంతరం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎ ఎస్ రమణకుమార్, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. స్థానిక జీవీఎస్‌వీఆర్ఎం మునిసిపల్ ప్రాథమిక పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయపూడి భవానీప్రసాద్ పాల్గొన్నారు.

సావిత్రీబాయిను స్ఫూర్తిగా తీసుకోవాలి

పెనుగొండ: సావిత్రీబాయి పూలే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలని ఆమె ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని ఆచంట మండల ఎంఈవో ఉషారాణి అన్నారు. బుధవారం కోడేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూలే జయంతి సందర్భంగా ఎంఈవో ఉషారాణి, ఉపాధ్యాయురాలు కట్టుంగ సుబ్బలక్ష్మి, ఎంపీపీ పాఠశాల హెచ్ఎం అశ్లేషలను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో హెచ్ఎం జ్యోత్సుల శ్రీనివాసరావు, డాక్టర్ నాగిడిపల్లి శ్రీనివాస రావు, మోరా ఉన్న వెంకట్రావు, మొల్లేటి కృష్ణాజీ, పట్టా క్రాంతి వర్మ తదితరులు పాల్గొన్నారు.